నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023 | SANGAREDDY | పేజీలు : 12 PAGES



అందోల్: ఉదయ్‌బాబూమోహన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్, కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి

12

# బీజేపీకి బిగ్‌షాక్

- కారెక్కిన అందోల్ బీజేపీ అభ్యర్థి బాబూమోహన్ తనయుడు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులాబీ గూటికి..
- గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి హరీశ్‌రావు
- బీజేపీలో ఉంటూ కాంగ్రెస్‌కు సపోర్ట్ చేయడం నచ్చలేదు
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి
- సొంతింటికి వచ్చినంత సంతోషం కలిగింది
- ఉదయ్‌బాబూమోహన్

**అందోల్ బీజేపీ అభ్యర్థి బాబూమోహన్‌కు సన్‌స్ట్రోక్ తగిలింది.** ఆయన తీరుపై కొద్దిరోజులుగా అసంతృప్తితో ఉన్న తనయుడు ఉదయ్ బాబూమోహన్ ఆదివారం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉదయ్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఓ పార్టీలో ఉంటూ ఇంకో పార్టీకి సపోర్ట్ చేయమని చెప్పే స్థాయికి బీజేపీ దిగజారిందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమిక్కులు చేసినా అందోల్‌లో డిపాజిట్లు కూడా రావన్నారు. తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ వైపు ప్రతిఒక్కరూ నిలబడాలని, పార్టీ గెలుపు కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు మంత్రి పిలుపునిచ్చారు.

*- అందోల్, నవంబర్ 19*



10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న రేవంత్‌రెడ్డి



# కరెంట్ జోలికొస్తే షాకిస్తాం!

## పీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలపై రైతుల మండిపాటు

- వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని రైతుల ధ్వజం
- అహంకార పూరిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు
- చిన్న, సన్నకారు రైతులపై భారం మోపే కుట్రలని ఆవేదన
- సీఎం కేసీఆర్ విజన్‌తో విద్యుత్ రంగం బలోపేతం
- నాటికి నేటికి జమీన్ ఆస్మాన్ ఫరక్
- 24/7 నిరంతర కరెంట్‌తో హ్యాపీగా పల్లెలు, పట్టణాలు
- జిల్లాలో విద్యుత్ మీద రూ. 4104.08 కోట్లు ఖర్చు

**వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం** ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వ్యాఖ్యలపై జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కనీసం అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడని రైతులు విమర్శిస్తున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి.. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కానీ 10 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు చాలదా అని మరో ట్విస్టును ఆయన ముందుకు తెచ్చారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. సమైక్య పాలనలో అరకొర కరెంట్‌తో ఇక్కట్లు పడ్డ ప్రజలకు ఇవాళ ఆ ఇబ్బందులు తొలిగాయి. కేసీఆర్ విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో నాణ్యమైన కరెంట్ అందుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తో స్వరాష్ట్రంలో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. జిల్లాలో విద్యుత్ మీదనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 4104.08 కోట్లు ఖర్చు చేసింది. జిల్లాలో అన్నిరకాల విద్యుత్ కనెక్షన్లు 5,51,427 ఉండగా, వీటిలో 3,34,171 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి.

– సిద్దిపేట, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో.. 2

# కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమే



జహీరాబాద్‌లోని ఫయజ్‌నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, బీఆర్ఎస్ శ్రేణులు

- మూడు గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ కావాలా...
- 24గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా...?
- ప్రజలే ఆలోచించి ఓటేయాలి
- స్థానికుడిని..అవకాశమివ్వండి
- స్థానికేతరులను నమ్మి మోసపోవద్దు
- జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- జహీరాబాద్ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం

# ఆరు గ్యారంటీలు.. అరచేతిలో వైకుంఠమే

కల్హేర్ మండలం బీబీపేట్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి



- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే నష్టపోయేది మనమే..
- ప్రతి ఇంటికీ సంక్షేమం అందించిన బీఆర్ఎస్‌ను మరువద్దు
- ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి
- మరోసారి ఆశీర్వదించండి..మరింత అభివృద్ధి చేసుకుందాం
- నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి
- కల్హేర్ మండలంలో ప్రచారం

10

# బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి



సదాశివపేట మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ శ్రేణులు

3

- కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు
- సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- సదాశివపేట మండలంలో జోరుగా ప్రచారం